

# రాక్షస సంహారం

క
థ



గోగినేని మణి
సెల్ : 94907 53335

## ఉషా - వెలగపూడి సీతారామయ్య స్మారక కథల పోటీలో ఎంపికైన కథ

రోజా ఎందుకోగానీ ఒక రోజు అమ్మతో జరిగిన నా సంభాషణ గుర్తుకు వచ్చింది. నాకు ఊహ తెలిసినప్పటినుండీ అమ్మ రోజూ ఏదో సందర్భాన్ని ఉపయోగించుకుని, ఏవో ప్రవచనాలూ, మహనీయుల జీవిత చరిత్రలూ, పురాణ కథలూ, సూక్తులూ చెబుతుండేది. ఏదో వింటూవుండేవాడినేగానీ, నా మనసుకి అవేమీ పట్టేవి కావు ! ఒక రోజయితే నాక్కొంచెం చిరాకు కూడా వచ్చేసింది. అందుకే ఎపుడూ నా మనసులో తలెత్తే ప్రశ్నలను అమ్మ దగ్గిర ఏకరువు పెట్టేశాను. " ఏమిటమ్మా అస్తమానూ మంచీ చెడూ, నీతి ధర్మం అంటూ చెబుతుంటావూ...! మనసులోకి ఈర్ష్యాసూయల్లాంటి దుర్గుణాలను రానివ్వకూడదా..? ఎలా వీలవుతుంది...? కొందరేమో...పెద్ద పెద్ద భవంతుల్లో సకల సౌకర్యాలు అనుభవిస్తుంటే... మరికొందరు వాళ్ళకు చాకిరీ చేస్తూ చాలీ చాలని తిండీ తిప్పలతో బ్రతకాల్సి రావటం ఏంటీ...? వాళ్ళని చూసినపుడు వీళ్ళకి అసూయ కలగకుండా ఎందుకుంటుందీ...? మనకు లేనిది వాళ్ళకున్నప్పుడు రాక్షసాలనిపించటం సహజమే కదా... తప్పెందుకవుతుందీ...? గత జన్మలో వాళ్ళు చేసిన పుణ్యాలకు ఫలితం అనుభవిస్తున్నారనీ, వీళ్ళు చేసిన పాపాలకు గానూ శిక్షగా దరిద్రాన్ని మోస్తున్నారనీ అనుకోవాలా...? ఒకవేళ అదే నిజమైతే, ఆ దేముడు ఏ జన్మలో చేసిన కర్మలకి ఆ జన్మలోనే ఫలితం వచ్చేట్టు చేయకూడదా...?అలా జరిగితే, శిక్షను తప్పించుకోలేమని తెలిసినపుడు ఎవరైనా ఎందుకు నేరాలు చేస్తారు...? అందరూ మంచి పనులే చేసి ఆ పుణ్య ఫలాలను ఆనందంగా అందుకుంటారు కదా..!

కోర్టులో అయినా మన నేరం నిరూపించి.. వెంటనే శిక్ష విధిస్తారు అవునా...? దేముడు మాత్రం పాపకర్మలకి శిక్షల్ని వచ్చే జన్మకి వాయిదా వేస్తే...ఎవరో తెలివితక్కువ వాళ్ళు మాత్రమే ఇలాంటి ధర్మపన్నాలకు విలువనిస్తారే మోగానీ, నాలాంటివాళ్ళు మాత్రం... నిజంగా ఉందో లేదో తెలియని వచ్చే జన్మల గురించి ఆలోచిస్తారా..చెప్పు...?

"ఇలా నాలో చెలరేగే ప్రతికూల ఆలోచనల్ని చెప్పుకు పోతోంటే, అమ్మ నిర్ఘాంతపోయింది ! ఒక క్షణం తర్వాత తేరుకున్నట్టుయి...నన్ను కొత్తగా చూస్తున్నట్టు తేరిపార చూసింది !

" ఏమిటమ్మా..నన్ను అలా కొత్తగా చూస్తున్నావేంటీ...?" అనడిగాను. "నేను నీకు అమ్మననీ...నీతో మాత్రం అబద్ధం చెప్పననీ నమ్ముతావా...?" అని ఎదురు ప్రశ్న వేసింది. నాక్కొంచెంగా నవ్వొచ్చింది. "అదేమిటమ్మా.. అలా అడుగుతున్నావ్....నువ్వు చెప్పేవి నిజాలు కావని ఎందుకనుకుంటానూ...? నీకలాంటి అనుమానం కలగటమే విడ్డూరంగా ఉంది !" అన్నాను.

అపుడు అమ్మ నాతో చెప్పిన విషయాలకు విస్తుపోయాను ! విభ్రాంతి చెందాను కూడా ! కొన్నివిషయాలు నాలో ఆలోచనలు రేకెత్తించాయి ! నిజంగానూ అనిపించాయి ! వాటిలో నాకు యథాతథంగా కొన్ని గుర్తున్నాయి !

"ఈర్ష్యాసూయలు మనిషికి సహజమేగానీ వాటిని జయించగలిగితేనే మనకు ప్రశాంత జీవనం దొరుకుతుంది ! ఈర్ష్యాసూయలు పెరగటం వలన దోపిడీ, దురాక్రమణలాంటి దుర్మార్గాలు చోటు చేసుకుంటాయి ! అరాచకం పెరుగుతుంది. మనశ్శాంతి, సంతోషం అనేవి లేకుండా పోతాయి ! వాటివలన మనకు నష్టమే కలుగుతుంది! మంచి ఆలోచనలు చోటు చేసుకుంటే... మనసు పూలతోటలా గుబాళిస్తుంది ! అదే చెడు ఆలోచనలు చోటు చేసుకుంటే...క్రూర మృగాలు సంచరించే అడవిలా మారుతుందట ! ఎవరైనా ఏది కోరుకుంటారో చెప్పూ..! పెద్దవాళ్ళు చెప్పిన ఇలాంటి సూక్తుల్ని అలవాటు చేసుకోవటం వలన, సద్గ్రంథాలు చదవటంతోనూ మంచి మనసును సాధించటం అసాధ్యమేమీకాదు ! ఒకరి దగ్గరున్నది నీకు ఈర్ష్యను కలిగించి, లాక్కోవాలనిపిస్తే...నీ దగ్గరున్నది అలాగే తీసుకోవాలని ఇంకొకరికీ అనిపించవచ్చు కదా...అవునా...ఎవరికీ అన్నీ సమకూరవు ! ఒక్కొక్కరిలో ఒక్కో విషయం, ప్రతిభ ఉంటాయి ! వాటిని వెలికితీసే సాధన చేయాలి ! అంతేగానీ, ఎవరికో ఏదో ఉందని అసంతృప్తి చెందితే లాభం ఏమీ ఉండదు ! అనవసరమైన ఆరాటమే తప్ప ! మనిషి మనుగడ సవ్యంగా సాగటానికి పంచభూతాలు ఉన్నాయా...అవి ఏ కొందరికో మాత్రమే పరిమితం కాదుగా...వాటి సాయంతో నువ్వు కోరుకున్నది సాధించటానికి ప్రయత్నించు....సంతృప్తీ ఉండాలి.... సాధనా వదిలిపెట్టకూడదు ! అపుడు ఆనందం, ప్రగతీ దక్కుతాయి ! మనిషిలో దైవాంశ, రాక్షసాంశ రెండూ ఉంటాయట ! మనిషిలో దైవాంశ, రాక్షసాంశ రెండూ ఉంటాయట ! దైవాంశ వలన మంచి ఆలోచనలు కలిగితే...రాక్షసాంశ వలన పగ, ప్రతీకార ధోరణులు లాంటివి ప్రబలుతాయి. మనలోని రాక్షసాంశని చంపుకోవటానికి మొదట ప్రయత్నించాలి ! అపుడు ఎలాంటి ఆనందం కలుగుతుందో నీకే అర్థమౌతుంది...! పెద్దల మాటలతో తెలుసుకున్నవీ, పుస్తకాలను చదవటంతో గ్రహించినవీ ఈ నాలుగుమాటల్నీ నీకు సమాధానంగా నాకు తోచినట్టు చెప్పాను." అంటూ అపుడు అమ్మ చెప్పిన సుద్దులు గుర్తుకువచ్చి నిర్లిప్తంగా నాలో నేనే నవ్వుకున్నాను. నేలమీద ఒకచోట చతికిలబడి ఉన్న నన్ను చూసి...అటుగా తన గదిలోకి వెళ్తున్నటువన్న దొర " ఏంట్రా...ఏదో ఆలోచిస్తున్నట్టున్నావ్...? "అనడిగాడు. నేను చిన్నగా నవ్వుతున్నట్లుగా " ఏదో..మా అమ్మ గుర్తుకొచ్చి...అలా ఆలోచనలో పడ్డాను..." అన్నా. ఆయన లోపలకు వెళ్ళి పడక కుర్చీలో పడుకున్నట్టుగా కూర్చుని కళ్ళ మీద చేతులుంచుకునేసరికి...నాకు కొంచెం

మనిషిలో దైవాంశ, రాక్షస అంశ రెండు ఉంటాయి చెప్పింది ఒక తల్లి. "మనుషులను హాని చేసే వాళ్ళని చంపటమే ఉత్తమమని నేను అంటే.. చంపి వేయ్యడమే మార్గం కాదే.. చెడ్డనైనా రాక్షసత్వాన్ని చంపాలి అన్నది అది మా అమ్మ అదే చెప్పింది అన్నారు ఐనవన్ని రాలతో.. "నన్ను చంపేందుకే నా కొడుకు వచ్చాడని తెలిసింది. వాడు నన్ను చంపే లోపు నువ్వు వాడిని వేసెయ్యాలి" అన్నారు దొర. మీరు ఏ తప్పు చెయ్యలేదు కదా దొరా అన్నాడు అతను. అర్థం చెప్పాడని అర్థం అయ్యింది. శత్రు శేషం వుండకూడదు అనుకున్నాడు. శత్రువుకే టార్గెట్ ఇచ్చారు దొర. "అమ్మకు క్షమాపణలు చెప్పాడు. కర్తవ్య పని పూర్తి అయ్యింది. అతని కొడుకు మళ్ళీ యథా స్థానం లోకి వెళ్లిందా?..."

"నిన్ను ఎంత నమ్మానురా...నా కొడుకైనా సరే..నన్ను చంపాలనుకున్నవాడిని ఏం ఆలోచించకుండా వేటు వేసెయ్యాలా...లేదా...?" మళ్ళీ కోపంతో ఊగిపోతూ అరిచినట్లుగా అడిగారు "నువ్వున్నావనే కదా, నేను ఎవరివల్లా నాకు ఏ హానీ రాదని నిశ్చింతగా ఉన్నట్లు ఉన్నాను...! ఇప్పుడైనా ఆలస్యం చేయకుండా నీ కత్తికి పదును పెట్టు...పని పెట్టు..!
"ఆజ్ఞాపించారు.

"ఇప్పుడు కూడా మళ్ళీ చెబుతున్నాను! నేనుండగా, మీకు వేరెవ్వరివల్లా హాని కలగదనే మాట ముమ్మాటికీ నిజం! అటువంటి అవకాశం ఎవరికీ ఇవ్వనే ఇవ్వను!"

నా మాటలకు కొంచెం శాంతించినట్లుగా చూశారు. "సరేలే,అయినా ఆలస్యం అయితే అయింది గానీ... ఇప్పుడైనా ఆ పని చూడు.. శత్రుశేషం ఉండకూడదు!"

నేను కొంచెం నిదానంగా అన్నాను..." ఏమో..వాడు మీ కొడుకనే ప్రచారంతో ఈ ఊళ్ళోకి వచ్చాడు..అందుకే కొంచెం గుంజాటన పడ్డాను!"

"రాల్లే....ఇలాంటప్పుడు కొడుకైనా సరే..వెనుకంజ వేయకూడదు ..! వేసెయ్యాల్సిందే ! ఇలా మెత్తబడితే, నేనీ స్థితిలోకి వచ్చేవాడినా...? ఎన్ని దక్కా మొక్కీలు తిన్నా ఇలా నిలదొక్కుకుని ఉన్నానంటే కారణం..ప్రాణాల మీద ఉన్న ఆశ...డబ్బు మీద ఉన్న యావ! కట్టుకున్నది వదిలేసిపోయినా, కన్నబిడ్డలు దేశాలు పట్టుకుని పోయినా ఎలా నిలబడ్డాననుకుంటున్నావ్...? గుండె ధైర్యం ఉన్నవాడినవటంవలనే కదూ..?" ఆయన మాటలకు ఏం జవాబు చెప్పాలో తోచలేదు. ఒక క్షణం దిక్కు తోచనట్లు నిశ్శబ్దంగా ఉండిపోయాను.

"మనిషిని కాదు....వాడిలోని దుర్మార్గాన్ని చంపాలనుకోవాలని మా అమ్మ చెప్పిన మాటలు నన్ను ఆలోచనలో పడేసాయి దొరా.. అందుకే...వాడిని చంపాలనే ఆలోచన రాలేదు ! " చాలా నెమ్మదిగా అన్నాను.

ఆయన ఫక్కున నవ్వారు " నేను చెప్పిన కథ అంతా విన్నాక కూడా నేను చెప్పిన సామెత అర్థం నీకు తెలియలేదుకదూ..? చలపతి నా దగ్గర నమ్మకంగా ఉండే పాలేరు. నేనేం చెప్పినా, ఎందుకని కూడా అడగకుండా చేసుకుపోయేవాడు. అందుకే కదూ...వాడికి జీవితమంతా నెలనెలా అందేట్లుగా పోషణకుగానూ ఏర్పాటు చేశాను ! కాళ్ళు పోయినయి కాబట్టి ఆధారం కోసం...ఒక కూలీ మనిషి ఒప్పుకోవటంతో పెళ్ళి చేసుకున్నానని చలపతి ఫోనులో చెప్పాడు. సరే, ఏదోలా బతుకుగానీ ఎప్పుడూ ఇక ఇటువైపు రాకని చెబితే, ఆ మాటను నిలబెట్టుకున్నాడు. చలపతి చనిపోతూ, నిన్ను నా దగ్గరకు వెళ్ళమని చెప్పితేనేకదూ, వాడి కొడుకుని కాబట్టి నమ్మకంగా పని చేస్తావని పెట్టుకున్నాను... మీ అమ్మ ఓ కూలీనాలీ చేసుకునే మనిషి ! పాలేరు భార్య ప్రవచనాలు చెప్పేంతటిదా నువ్వంటే...పుట్టింది గొప్పలు మేనమామ దగ్గరా అనే సామెత గుర్తొచ్చి నవ్వొచ్చింది...!"

"చలపతి మా నాన్నని మీకెప్పుడు చెప్పానో ఏమోగానీండి....నాకు గుర్తులేదు ! అందుకే అబద్ధాలు చెప్పేవాళ్ళకి మంచి జ్ఞాపకశక్తి అవసరమంటారు ! నాకదిలేదు ! " అన్నాను.



ఆ మాటలకి ఆయన తృళ్ళిపడి.. "అబద్ధమా...? అంటే నువ్వు...? " గొంతు తడారిపోయిందేమో....ఆ రెండు మాటలూ కీచుగా వచ్చాయి. 'మరి...నువ్వు...ఎవరు..?' అన్న ప్రశ్న ఆ మొహంలో కొట్టొచ్చినట్లు కనబడింది.

"నేను సీతమ్మ కొడుకుని ! ఒకసారి నా మాటలకు చిరాకుపడుతూ మా అమ్మ ఓ భయంకరమైన నిజం చెప్పింది...తన భర్తను చంపిన దుర్మార్గుడి అత్యాచారం వలన తన కడుపున పుట్టిన వాడినని ! గర్భవతిగా ఉన్న నా పిచ్చి తల్లిని..మీ మాట ప్రకారం తుదముట్టించటానికి మనసు రాక చలపతి మావయ్య మీకబద్ధం చెప్పి ..అన్నగా మా అమ్మకు అండగా నిలబడి ఆరోగ్యవంతురాలిని చేయటమే కాదు, అన్ని విషయాల్లోనూ ఆసరాగా నిలబడ్డాడు. కాళ్ళు పోగొట్టుకున్నమాట మాత్రం నిజమేలెండి. మీరన్నట్లుగా నిజమే. కూలీనాలీ చేసుకునే మనిషి నోటివెంట ప్రవచనాలు రాకపోవచ్చునేమోగానీ...మంచితనంలో మాత్రం ఆవిడకు ఎవరూ సాటిరాలేరు ! ఇక ప్రవచనాల పనేముందండీ..ప్రేమ, సేవ మంత్రాలు తెలిసిన మనిషికి ! ఎంతటి సిరిసంపదలున్నా ఇంకా సంపాదించాలనే ఆశ, యావ ఉన్న మీలాంటివాళ్ళకి అలాంటి మనుష్యుల మనసు అస్సలు అర్థం కాదు !

మా అమ్మ చెప్పిన మాటలకు ఆవేశంతో కన్నతండ్రి అయినా సరే కడతేరుస్తానని శపథం చేయబోతోంటే..... నాలోని రాక్షసాంశని తుద ముట్టించాలనే తలంపుతోనే ఎన్నో హితోక్తులు నూరిపోస్తున్నానని అంది. అయినా నాలోని రాక్షసాంశ వలన కాబోలు...ప్రవచనాలు చెబుతూ పెంచినా తన పెంపకానికి ప్రయోజనం లేకపోయిందే అని చింతిస్తోంటే, నేను అప్పటికి మౌనంగా ఉండిపోయాను, అమ్మను బాధ పెట్టటం ఇష్టం లేక.

అమ్మ చనిపోయాక ఈ ఊరు వచ్చాను, నా జన్మకు కారణమైన వాడిని చంపాలనే ఉద్దేశ్యంతోనే. కానీ మీరు చేశారని చెప్పుకుంటున్న మంచి పనుల గురించి విని నా ఉద్దేశ్యం మార్చుకున్నాను. ఎన్నికల్లో గెలుపు కోసం సేవ చేస్తున్నట్లు నటిస్తున్నారని తెలుసుకోలేక పోయాను ! మా అమ్మ చెప్పినట్లుగా మీలో రాక్షసాంశ ను మీరే రూపుమాపేసుకోగలరని నమ్మి, మీ సేవకుడిగా స్థిరపడ్డాను... మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడటమే నా ధ్యేయంగా మార్చుకున్నాను. ఈ ఊరి జనం నేనెప్పుడో ఈ ఊరికి వచ్చాననే నిజం సరిగా తెలుసుకోక ఎవరో ఇప్పుడు వచ్చినట్లుగా ప్రచారం మొదలుపెడితే మీరూ తేలికగా నమ్మేసారు !

అమాయకుడని చెప్పినా, కన్న కొడుకని తెలిసినా...శత్రువుగా భావించి చంపమని నన్ను ఆదేశించటంతోనే నాకు అర్థం అయింది... మీలోని రాక్షసాంశ అంతరించదనీ... మామూలుగా సంహరించటమే సరియైన మార్గమని తెలుసుకున్నాను ! "అందుకే మా అమ్మకు క్షమాపణలు చెప్పుకుంటూ, మీ ఆనతిని పాటిస్తా కత్తికి పని చెప్పటమే చేయాలనుకుంటున్నాను ! " అంటూ చటుక్కున వెనుదిరిగి కొబ్బరి బోదాం పైనున్న కొడవలిని చేతుల్లోకి తీసుకున్నాను !

ఆయన...ఆ దొర..భయంతో వణికిపోతున్నట్లుగా చూస్తూ..."నువ్వు..నన్ను... ఇప్పుడు..." మాటలు పూర్తి కానేలేదు....నా చేతిలోని కొడవలికి పని చెప్పాల్సిన అవసరమే లేకుండా పోయింది ! ఆయన ప్రాణవాయువులు గాలిలో కలిసిపోయాయి ! నేను ఎరువు పెట్టిన నిజాలను జీర్ణించుకోలేక ప్రాణాలనే వదిలేశాడని నాకు అర్థమైపోయింది ! ఒక నిజం ఆయన్నంతగా భయపెట్టిందన్నమాట ! 'కాగల కార్యం గంధర్వులే తీర్చారు' అన్న సామెత అలా నిజమైంది ! నా చేతిలోని కొడవలి మళ్ళీ యథాస్థానంలోకి చేరింది. బోదాం పై తలవంచుకుని కూర్చుంది ! నాచేతులకు రక్తపు మరకలు అంటకూడదనీ, నేను నేరస్థుడిగా మిగలకూడదనీ అనుకున్న అమ్మ కోరిక ఇలా తీరిందన్నమాట...అనుకున్నాను మనసులోనే. ✱